



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబర్ 20, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 11 నెలల పాలనలో బూతులు తప్ప నీతులు లేవు

విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు చేయాలి: హరీశ్



## గిరిజనుల అభివృద్ధే లక్ష్యం

రేపటి నుంచి హైదరాబాద్‌లో లోక్ మంథన్
సంస్కృతి ఉట్టిపడేలా అంతర్జాతీయ సదస్సు
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



# చివరి రక్తపు బొట్టు వరకు ప్రజా సంక్షేమం కోసమే

## సీఎం రేవంత్

వరంగల్ ను హైదరాబాద్ కు ధీటుగా తీర్చి దిద్దాలని.. ప్రపంచం మొత్తం వరంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హనుమకొండ లోని ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఉక్కు మహిళ ఇందిరమ్మ 107వ జయంతి సందర్భంగా వారికి నివాళులు, ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితం చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని మహిళలందరూ తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని, సోనియమ్మ ఆశీర్వాదంతో తాను ముఖ్యమంత్రి అయ్యానన్నారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకుంటాం. టాటా బిర్లాలను తలదన్నేల ఆడబిడ్డలను వ్యాపారస్తులుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దబోతోంది. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు రూ. 6 వేల కోట్లు కేటాయించాం. వరంగల్ లో అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్లే. వరగంల్ ను అభివృద్ధి చేసే వరకు నిద్రపోయేది లేదు. పక్క రాష్ట్రాలలో ఎక్కడ చూసినా ఎయిర్ పోర్టులు కనిపిస్తున్నాయని, మన తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్క ఎయిర్ పోర్టు హైదరాబాద్ లో ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా

(మిగతా 2వ పేజీలో)





# హై రైజ్ అపార్ట్మెంట్లో అక్రమ నిర్మాణాలు

- నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల రెన్యువేషన్... బాల్కనీ సైజ్ తగ్గించి, ఇంటర్నల్ హాల్ సైజ్ వెడల్పు
- ప్లాట్లను కొనుగోలు చేసి స్వాధీనం చేసుకున్నాక ప్లాట్ల యజమానులు చేస్తున్న తతంగం ఇది
- మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని సఫీల్ గూడా ఎక్స్ రోడ్ వద్ద హై రైజ్ బిల్డింగ్ అపార్ట్మెంట్ లను నిర్మించిన జైన్ కన్ స్ట్రక్షన్స్
- మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్లాట్లను నిర్మించి విక్రయించిన జైన్ కన్ స్ట్రక్షన్స్... కొనుగోలుదారులు అడ్డగోలుగా, నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల రెన్యువేషన్
- ఇప్పటికే సొసైటీ ద్వారా ప్లాట్ల యజమానులకు మందలింపు... అయినా మారని తీరు
- మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు.. జిహెచ్ఎంసి అధికారులు ఏమి చేస్తారో చూడాలి

జైన్ హై రైజ్ అపార్ట్మెంట్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వార్తా మిర్రర్‌లో త్వరలోనే సమగ్ర కథనం

# రైతుల భూమి బీఆర్ఎస్ నేతల పాలు

హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాలు గుంజుకున్న బీఆర్ఎస్
భూ సేకరణ బాధితుల గురించి ఇప్పుడు మొసలికన్నీరు
అందరికీ సమానావకాశాల కోసమే సర్వే: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంపిణీ చేసిన భూములను బీఆర్ఎస్ పాలనలో బలవంతంగా గుంజుకొని అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. అలాంటి దుర్మార్గులు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ధ్వజమెత్తారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 24 లక్షల ఎకరాల భూమిని రైతులకు పంచిందని, పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు అందులో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రైతుల నుంచి 10 వేల ఎకరాల

(మిగతా 2వ పేజీలో)

# రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు శాసనమండలి సమావేశాలకు హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాలకు రంగుల అంశంపై మండలిలో ఆయన సమాధానమిచ్చారు. గతంలో సచివాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు రూ. 101.81 కోట్లు ఖర్చు చేశారని వెల్లడించారు. రంగులు వేసేందుకు రూ. 49.8 కోట్లు... రంగులు తొలగించేందుకు 52.73 కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించి నిర్దేశిత రంగులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.

### కామన్ డంపింగ్ యార్డుల ఏర్పాటుకు చర్యలు

గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను

(మిగతా 2వ పేజీలో)



మండలి సమావేశాలకు హాజరైన పవన్
సచివాలయాలకు రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.101 కోట్లు అని వెల్లడి
హైకోర్టు ఆదేశాలతో పార్టీ రంగులు తొలగించారని వివరణ

# అదరడు బెదరడు ప్రజల గొంతుకై ప్రశ్నించే తత్వం సుక్క రామ్ నరసయ్య నైజం!

## పాటని అమ్ముకున్న ప్రజా గాయకులను, అవినీతి ప్రజాప్రతినిధులను పాటగా ప్రశ్నిస్తున్న ప్రజా గొంతుక!

### ప్రజా గొంతుక సుక్క రాంనర్సయ్యతో వార్తా మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ ప్రత్యేక ఇంటర్వ్యూ





**1) సుక్కరామ్ నర్సయ్య మీ కుటుంబ వివరాలు తెలపండి**

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఒక దళిత కుటుంబం మాది మా తల్లితండ్రులు సుక్కగాలయ సుక్క యాదమ్మ నాకు ఇద్దరు అక్కలు ఉన్నారు నాకు ఒక తమ్ముడు ఉన్నాడు నేను గ్రామంలో ఎవరైనా చనిపోతే శివయాత్రలో డబ్బులు పుట్టడమే నా పని

**2) గాయకుడిగా పాటలు పాడడం ఎప్పుడు ప్రారంభించారు ఆ సందర్భం ఏమిటి ఎందుకు వచ్చింది**

నేను కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంస్థ ప్రజా నాట్యమండలి సభ్యునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సంస్థాన్ నారాయణపురం 2003- 2004 లో రాచకొండ ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైనప్పుడు ఫీల్ ఫైరింగ్ రేంజ్ కు వ్యతిరేకంగా నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ప్రజానాట్యమండలి నేను పని చేశాను పాటలు , మాటలు ప్రజల్లో తీసుకు వెళ్లాను ఆ క్రమంలో నేను గాయకుడిగా ప్రజలు నన్ను గుర్తుపట్టారు

**3) మీ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పుడు ప్రజానాట్యమండలిలో పాటలు పాడుతూ తిరిగితే మీ కుటుంబం వ్యతిరేకించలేదా**

సిపిఐ దేవరకొండ మహాసభలో వేదికపై నేను పాడిన ఒక పాటకు ప్రజలు కొట్టే చప్పట్లు, విజిల్ వేయడం చూసిన మా నాన్న నా కొడుకు ప్రజా ఉద్యమంలో ఉన్నాడని పేద ప్రజల కోసం పాడుతున్నారని తెలుసుకున్నారు మా నాన్న ఆ రోజు నుంచి నన్ను ఎప్పుడు ప్రశ్నించలేదు

**4) నీ విద్యాభ్యాసం ఎంతవరకు చదువుకున్నారు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటి.**

నేను ఏడవ తరగతి చదువుతున్న సమయంలో మా తండ్రికి కాళ్లు చేతులు పడిపోవడంతో నా చదువు మధ్యలోనే ఆగింది కూలి పనులు చేసుకుంటూ లారీపై క్లీనర్ గా పనిచేస్తూ అడ్డపై కూలీలుగా చేస్తూ ఈ కష్టాలను అనుభవిస్తూ ప్రజల కోసం పాట నై ముందుకు సాగాలని నిర్ణయించుకున్నానను పాటే నా సర్వస్వంగా నా ప్రస్థానాన్ని మొదలుపెట్టాను అని తెలిపారు

**5) నీకు మొట్టమొదటిసారిగా పేరు తీసుకువచ్చిన పాట అది ఏ పాట**

“పాట అమ్మ నాకు పంచ ప్రాణమైతివే పాట అమ్మ అనే పాటతో నా తొలిమెట్టుగా చెప్పుకోవచ్చు

**6) ప్రశ్నించే తత్వం పాట ఎందుకు పుట్టింది.. పేరున్న గొప్ప నాయకులను ఎందుకు విమర్శించారు**

తెలంగాణ లో ప్రశ్నించే గొంతుకగా చెప్పుకొని వాళ్ళు పాడే పాటలేమిటో మీ అందరికీ తెలుసు నేను అది గమనించి ప్రశ్నించాను అన్నారు పాట అంటనే తిరుగుబాటు మాట అంటేనే ప్రజల వైపు కవి గాయకులు ఈ తిరుగుబాటును వదిలి పాలకులకు వత్తాసు పలికే విధంగా వాళ్లు పాడడంతో ఈ పాట పాడవలసి వచ్చింది. “ప్రశ్నించే తత్వాన్ని సంపుకొని పాట అమ్మ ఊరేగుతున్నావ్ దొంగ నేతల కాడ వంగి అడుక్కుతింటున్నావ్”.. అనే పాట రాసి వాడవలసి వచ్చింది అని అన్నారు



**7) తెలంగాణ ఉద్యమంలో ఎంతో పేరు ఉన్న ప్రజా గాయకుల పైన వ్యతిరేక పాటలు పాడినవ్ కదా అది నీ పబ్లిసిటీ కోసమా.! ప్రజల కోసమా.!**

దొరల పాలన పై తిరుగుబాటుపై పాటలు రాసిన పాడిన ప్రజా గాయకులు నేడు చంద్రబాబు, వైయస్ జగన్, షర్మిల, కేసీఆర్ రేవంత్ రెడ్డి లాంటి వాళ్ళ మెప్పుకోసం, కాసుల కోసం అమ్ముడుపోయి వాళ్ల పాటలు పాడడం వల్లనే నా మనసు కలత చెంది పాటలు రాసిన పాడిన

**8) ప్రజా గొంతుకలు గద్దర్, రసమయి, గోరేటి వెంకన్న, ఏపూరి సోమన్న, అందెశ్రీ, నల్లగొండ గద్దర్, ఇలా ఎంతో మందిపై నీ తిరుగుబాటు పాటలు పాడినప్పుడు నీకు ఇబ్బంది కలగలేదా. వారి అభిమానులతో నీకు బెదిరింపులు రాలేదా.!**

నా ప్రాణం ఉన్నంత వరకు నా పాట ప్రజల పక్షమే ప్రజా సమస్యలపైనే పాడుతా ఎంత పెద్దోడైన తప్పు చేస్తే వాళ్ళని తప్పుని నా పాటగా ప్రజలకు వివరిస్తాను అదే నా లక్ష్యం.!

**9) మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి నుంచి పోటీ చేసిన మీరు పాడిన పాట ఎంతో వైరల్ అయింది వారి ఓటమికి కారణం కూడా ని పాట కూడా అని ప్రజలు అంటారు రాజన్న అభిమానుల నుంచి ఇబ్బందులు కలగలేదా**

నేను పాడిన ఆ పాటలో నిజము ఉంది 100 ల సంఖ్యలో నన్ను బెదిరించ వచ్చు కానీ వేల సంఖ్యలో నన్ను అభినందించారు అది చాలు నాకు నేను ప్రజల కోసమే పాడుతా బెదిరింపులకు భయపడను

**10) ప్రజా గాయకులు ఎంతోమంది రాజకీయ పార్టీలకు ప్రైవేటు ఆల్బమ్ జానపద గేయాలు పాటలు పాడి కోట్లు సంపాదిస్తున్నారు మీరు ఆ దారిలో వెళ్తారా**

పాటలు అంటే పక్క లేయడం పాట కాదు పాట అంటే ప్రజల కోసమే ప్రజల కోసం పాటలే పాడుతా తాకట్టు పెట్టే పాటలు పాడను

**11) నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు పాటలు రాసి పాడమని భారీ ఆఫర్లు ఇస్తే వాళ్లకోసం పాడుతారా.!**

నా ప్రాణం ఉన్నంతవరకు నా పాట ప్రజల పక్షమే ప్రజా సమస్యలపైనే పాడుతా. ప్రజల కోసం పాడుతా పార్టీల కోసం పాడను

**12) ప్రజా గాయకుడిగా నీ లక్ష్యం ఏమిటి తోటి గాయకులపై వివాదాస్పద మాటలు రాసి పాడడమేనా జీవితంలో నీ లక్ష్యమేమైనా ఉందా**

నేను రాసే పాటలు వ్యక్తులపైన కాదు వ్యవస్థ పైన పాటలు రాస్తున్న వ్యక్తిగత పాటలు ఈ సుక్కరాం నరసయ్య పాడడు

**13) రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో స్వగ్రామంలో మీ గ్రామం కోసం పాటలు పాడే అవకాశం ఉందా**

మా నా గ్రామం అభివృద్ధి కోసం నా గ్రామ సమస్యల కోసం పాటలు రాసి పాడుతా పార్టీలకు పాడను, స్థానిక ఎన్నికల్లో ఎవరు గెలిచినా రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కృషి చేయాలి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎమ్మెల్సీగా ఉన్న కర్నె ప్రభాకర్ ను గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు

# తాను మరణించి మరో నలుగురులో జీవించాడు

### ఘన నివాళులర్పించిన కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్



విశాఖపట్నం వార్త మిర్రర్ తాను చనిపోతూ మరో నలుగురు ప్రాణాలు కాపాడారు విశాఖకు చెందిన వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 17వ తేదీన దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు (57) తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయారు,దీనితో స్థానికులు దగ్గర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ లో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు ,అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో వైద్య బృందం సోమవారం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు.. అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు.. ఆయన రామారావు శరీరంలో పనిచేస్తున్న ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, అవయవాలను సేకరించేందుకు అనుమతి జారీ చేశారు. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం నలుగురికి కేటాయించారు.. అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు... అలాగే విజయవంతంగా అవయవాలను సేకరించి తరలించిన వైద్య బృందానికి..గ్రీన ఛానల్ ద్వారా అవయవాలు వేగంగా చేరేందుకు సహకరించిన నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. దీనితో రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఘన నివాళి**

నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రామారావు పార్థవ దేహానికి జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘన వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం తో పాటు అంతక్రియలు నిమిత్తం పదివేల రూపాయలను కలెక్టర్ అందజేశారు..రామారావు కుటుంబం స్ఫూర్తిదాయకం కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ కుటుంబంలోని పెద్ద దిక్కుని కోల్పోయిన బాధలో కూడా మరో నాలుగు కుటుంబాల సంతోషం కోసం ఆలోచించిన రామారావు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల మంది రోగులు వివిధ అవయవాలు కోసం ఎదురుచూస్తూ చీకటి జీవితాలను గడుపుతున్నారన్నారు.. అలాంటి వారందరికీ రామారావు కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ధైర్యాన్నిస్తుందన్నారు. అనుకోని ప్రమాదం వలన కుటుంబ సభ్యులకు కోల్పోయినప్పుడు కుటుంబ సభ్యులు ధైర్యం తెచ్చుకొని వేరొకరి జీవితాలకు కొత్త వెలుగులు నింపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రామారావు రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ధరించలేదని కాబట్టే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మృతి చెందారన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించటం తప్పనిసరి చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తూ అవయవ దానాలకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్న జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు కృషి అభినందనీయమన్నారు.. మరింతగా అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించారు..

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

అవయవ దానంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది.. అందువల్లనే ఈ మధ్యకాలంలో అవయవాలు దానం చేసేందుకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ముందుకు వస్తున్నారు.. అవయవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రోగులు ఎదురుచూస్తున్నారు.. ఇలా అవయవ దానం చేసేందుకు ముందుకు రావడం ద్వారా వారి జీవితాల్లో నూతన వెలుగులను నింపిన వాళ్లమవుతాం.. అవయవ దానం పై ఉన్న అపోహలను వీడి అవయవాల కోసం ఎదురుచూస్తున్నటువంటి వారికి అండగా నిలవాలి..

**- డాక్టర్ కే రాంబాబు, రాష్ట్ర కోఆర్డినేటర్, జీవన్ దాన్**

## చివరి రక్తపు బొట్టు వరకు ప్రజా సంక్షేమం కోసమే

నాలుగు ఎయిర్ పోర్టులను ఏర్పాటు చేసేంతవరకు నిరంతర కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం సైతం ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి ఎవరు అడ్డుపడినా సహించే ప్రసక్తే లేదని సీఎం హెచ్చరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పూర్తి చేసుకుందని సీఎం రేవంత్ అన్నారు.ఇప్పటికే తాము ఇచ్చిన హామీలను నెరవేర్చామని, నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా నోటిఫికేషన్స్ కూడా విడుదల చేసి పలు పోస్టులను భర్తీ చేశామన్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా చివరి రక్తపు బొట్టు వరకు తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమం కోసమే కేటాయిస్తానంటూ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీలో రోడ్ల నిర్వహణపై కొత్తగా ఆలోచించాను

సంక్రాంతి పండుగకు మన రాష్ట్రానికి వచ్చిన వాళ్లు చూసి ఆశ్చర్యపోయేలా రహదారులను మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ మేరకు ఒక దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. అయినాగానీ సమస్యలు ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యేలు కూడా వినూత్నమైన ఆలోచనలు ఉంటే పంచుకోవాలి. ఇప్పుడు మన దగ్గర డబ్బులు లేవు కానీ, ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మార్చుతుంది. ఇప్పుడు రోడ్ల నిర్వహణ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అప్పగించాలన్న ఆలోచన కూడా అటువంటిదే. నేషనల్ హైవేలకు టెండర్లు పిలిచినట్టుగా... ఉభయ గోదావరి జిల్లాల్లో రోడ్ల నిర్వహణను బాగా పనిచేసే ఏజెన్సీలకు అప్పగిస్తాం. ఈ విధానం ఎలా ఉంటుందంటే... గ్రామం నుంచి మండలం వరకు ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మండల పరిధి దాటితే టోల్ ఫీజు ఉంటుంది. అది కూడా... కార్లు, లారీలు, బస్సుల వంటి వాహనాలకే టోల్ ఫీజు ఉంటుంది. బైకులు, స్కూటర్లు, ట్రాక్టర్లు, ఆటోలకు టోల్ ఫీజు ఉండదు. దీనివల్ల కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఆ డబ్బును వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ విధానం బాగుందని రిపోర్టు వస్తే... ప్రజాప్రతినిధులు దానిపై ప్రజలను ఒప్పించగలగాలి. అప్పుడు ఆ విధానాన్ని మరింత ముందుకు తీసుకెళదాం. అలాకాకుండా, ఈ విధానం బాగాలేదనుకుంటే... మనం మళ్లీ గుంతల రోడ్లలోనే తిరుగుదామనుకుంటే నాకేం అభ్యంతరం లేదు” అంటూ చంద్రబాబు నేడు అసెంబ్లీలో సభ్యులను ఉద్దేశించి వివరించారు.

## 11 నెలల పాలనలో బూతులు తప్ప నీతులు లేవు

### విజయోత్సవాలు కాదు అపజయోత్సవాలు చేయాలి: హరీశ్‌రావు

హైదరాబాద్: చేతకాని వాడికి మాటలెక్కువ. చేవలేనోడికి బూతులు ఎక్కువ అనే రీతిలో సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వరంగల్ వేదికగా రేవంత్ చేసిన వ్యాఖ్యలపట్ల ఆయన ‘ఎక్స్’వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘11 నెలల పాలనలో సీఎం నోటి వెంట బూతులు తప్ప నీతులు రాలేదు. కాంగ్రెస్ విజయోత్సవ సభ అని పేరు పెట్టుకొని 11 నెలల్లో చేసింది చెప్పుకోవడానికి లేక పిచ్చి మాటలు వదిలిండు. అశోక్ నగర్ నుంచి లగచర్ల దాకా, రైతుల నుంచి లంబాడీల బిడ్డల దాకా ఆయన చేసిన ఘోరాలు సమసిపోవు’అని హరీశ్ వ్యాఖ్యానించారు. ‘కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన నీ పాపం పోదు. తొక్కుకుంటూ వచ్చానని గప్పాలు కొడుతున్నవు. నీ వదరుబోతు తనంతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదు’అని పేర్కొన్నారు. కాంగ్రెస్ జరపాల్సింది అపజయోత్సవాలు నిర్వహించాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ కవులకు అవమానం: కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ఏటా ఇచ్చే పురస్కారాన్ని కవి, రచయిత నలిమెల భాస్కర్‌కు ప్రదానం చేయకపోవడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. 2024 సంవత్సరానికి గాను నలిమెల భాస్కర్‌కు ప్రభుత్వం కాళోజీ సాహితీ పురస్కారాన్ని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కాళోజీ జయంతి సందర్భంగా సాహితీవేత్తలకు పురస్కారాలు అందజేసి గౌరవించే సంస్కృతిని ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా విస్మరించి కవులను అవమానించిందన్నారు.

## రంగుల కోసం రూ.101 కోట్లు ఖర్చు చేశారు: డిప్యూటీ సీఎం పవన్

కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఓపెన్ ఛాలెంజ్



నిజామాబాద్‌జిల్లా:రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోసే పనిలో ఉన్నాడని మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం(నవంబర్19) నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రశాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ‘త్వరలో కాంగ్రెస్ పార్టీ సీఎం పదవి నుంచి రేవంత్ రెడ్డిని తొలగించటం ఖాయం. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా.రుణమాఫీ,రైతు బంధు,వడ్ల బోనస్ మీరు ఇచ్చారని ప్రజలు చెప్తే నేను రాజీనామా చేస్తాను. ఇవ్వలేదు అని ప్రజలు చెప్తే నువ్వు నీ పీసీసీ పదవికి రాజీనామా చేస్తావా? పీసీసీ పదవి రాగానే మహేష్‌గౌడ్ నిషాలో మాట్లాడుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ క్లోజ్ అవుతుందని అవాకులు చవాకులు పేలుతున్నారు. 11నెలల కాలంలో కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి తప్పులు కప్పిపుచ్చుకునేందుకు చిల్లర ఆరోపణలు చేస్తున్నారు. మా పార్టీ సంగతి వదిలేసి మీ పార్టీ లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలపై దృష్టి పెట్టండి. బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నేతలు రిబ్బన్‌లు కట్ చేస్తున్నారు. ఏం ముఖం పెట్టుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తారు.సామాన్య ప్రజలతో తిట్లు పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సైతం పచ్చి అబద్ధాలు చెప్తున్నారు.మహారాష్ట్రలో తెలంగాణ పరువు తీస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.ఇపుడు అదే వరంగల్ లో విజయోత్సవాలా’అని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు.



## రైతులు వరికోయలను తగలబెట్టి భూసారాన్ని కోల్పోవద్దు

మిర్యాలగూడ నవంబర్ 18:-( వార్త మిర్రర్ ) వరి కొయ్యకాలు కాల్చి భూసారాన్ని కోల్పోవద్దని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేసిన రైతులు మాత్రం వరి కొయ్యకాలు దగ్ధం చేస్తూనే ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లోని వివిధ గ్రామాల్లో వానాకాలం సీజన్ వరి పంట హర్వెస్టర్ కోయడం వల్ల సుమారు 10 ఇంచుల వరకు వరి కొయ్యలుండటంతో రైతులు దగ్ధం చేస్తున్నారు. దగ్ధం చేయడం వల్ల భూసారం కోల్పోయే అవకాశం ఉందని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కొయ్యకాలు దగ్ధం చేయడం వల్ల నైట్రోజన్, పోటాసియం, ఫాస్పరస్ పోషకాలు ఆవిరి అయ్యే అవకాశం ఉందని, భవిష్యత్తు పంటలకు అందుబాటులో ఉండవన్నారు. కొయ్యలు కాల్చడం వల్ల వాయువు కాలుష్యం ఏర్పడుతుందని, ప్రజలకు ఊపిరి తిత్తుల సమస్య తలెత్తుతుందన్నారు. జీవన వైవిధ్యం తగ్గి పోతుందని, నెలలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. భవిష్యత్తు పంటలకు నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కొయ్యకాలును కాల్చకుండ నీళ్ళతో నెలలోనే నానబెట్టి దున్నితే సేంద్రీయ ఎరువుగా ఉపయోగ పడుతుందని రైతులు కాల్చకుండా సహకరించాలని కోరారు. ఆయినా రైతులు వరి కొయ్యకాలు కాలుస్తున్నారు



## వరి కొయ్యలు కాల్చొద్దు

## వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల

మిర్యాలగూడ నవంబర్ 19:-మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతువేదికలో ఏడిఏ దేవ్ సింగ్, మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వీడియో కాన్ఫరెన్స్ లో వరి పంట పొలాలు కోసిన తర్వాత కోయ్యకాలును కాల్చవద్దన్నరు. దాని వలన భూమిలో భూసారం తగ్గిపోతుందని రైతులందరూ తగలపెట్టవద్దని వరి పైరు వేసేటప్పుడు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహబూబ్అలి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మండల నాయకులు సారెడ్డి శంకర్రెడ్డి, కాంచుగట్ల లింగయ్య యాదవ్, ఎంఎఓ డి.సైదానాయక్ పాల్గొన్నారు.



## భువనగిరి శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవత కళ్యాణ మహోత్సవంలో

## పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి దేవత కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకుంటే మొక్కుకున్న కోరికలు నెరవేరుస్తాయని తెలిపారు అమ్మవారికి బోనం పెట్టి, మొక్కుకున్న మేక కోడి అమ్మవారి కి అర్పిస్తే అమ్మవారు అనుగ్రహం ఉంటుందని తెలిపారు ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## డిసెంబర్15,16,17 తేదీలలో

## సిపియం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19 సిపిఎం చౌటుప్పల్ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నుండి ప్రధాన సమస్యలు పెండింగ్ ఉన్నాయని బస్వాపురం రిజర్వాయర్, పిలాయి పెల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాల్వ , విస్తరణ, మూసి ప్రక్షాళన, పరిశ్రమల కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం జిల్లా మహాసభలలో ఉద్యమ కార్యచరణ రూపం ఉందని అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలకు ప్రత్యేకత సంచరించుకుందని అన్నారు.ప్రజా పోరాటాలను ఉదృతం చేసేందుకు జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. సిపిఎం జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. డిసెంబర్ 15న వేలాది మంది ప్రజలతో జన జాతర బహిరంగ సభ కార్యక్రమం ఉందని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండమడుగు నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బురగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, సబిత, పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలనందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, బోధసు వెంకటేశం, శ్రీను దేవేందర్ రెడ్డి, నందగిరి వసంత, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులకు అండగా మైనంపల్లి

### కాలు విరిగిన జర్నలిస్టుకు 50 వేల ఆర్థిక సహాయం

### మైనంపల్లి కి కృతజ్ఞతలు తెలిపిన అమరేందర్



కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 19:జర్నలిస్టులకు అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జు,మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భరోసా ఇచ్చారు.గత కొద్ది రోజుల క్రితం మార్నింగ్ వాకింగ్ కు వెళ్లిన మల్కాజ్గిరి గౌతమ్ నగర్ డివిజన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డి ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు.మీడియా జర్నలిస్టుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్,మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం ఈసీఐఎల్ లోని సూర్య హాస్పిటల్ లో లక్ష్మారెడ్డినీ పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన మైనంపల్లి తక్షణ సహాయం 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మల్కాజ్గిరి బి బ్లాక్ అద్యక్షుడు టీ.వెంకటేష్ యాదవ్ 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా లక్ష్మారెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి వారి అభివృద్ధికి తాను అండగా ఉంటానని ఆపత్కాల సమయంలో జర్నలిస్టుల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబానికి భరోసాగా ఉంటానని మైనంపల్లి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి ఫోన్ చేసి బాధిత జర్నలిస్టు కుటుంబానికి యాజమాన్యం తరపున సాహయ సహకారాలు అందించాలని యాజమాన్యానికి విన్నవించారు .గాయాల పాలైన జర్నలిస్టు లక్ష్మారెడ్డికి సహాయం చేసిన మైనంపల్లి కి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్,సతీష్ కుమార్,ఎస్.ఆర్ ప్రసాద్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,వెంకటేశ్వర్ రావు,చంకు శ్రీనివాస్, వినోద్ యాదవ్,లక్ష్మి కాంత్ రెడ్డి,షకీల్,ఇస్టారి,కన్నా, సీనియర్ జర్నలిస్టులు సంగమేష్ ,వెంకటేశ్వర రావు రవి యాదవ్,మనోహర్,రెహమాన్,దొమ్మటి కిరణ్,జి. కృష్ణ,నరేష్ పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయండి

### దళిత సంఘం రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19ఏబీసీడీ ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 23వ తేదీన మాదిగ మాదిగ ఉప కులాల ఆధ్వర్యంలో నల్గొండలోని ఎంజి కళాశాలలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని దళిత సంఘం రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణకేంద్రం లోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అధ్యక్షతన మాదిగల మరియు ఉప కులాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమినికి ముఖ్య అతిధులుగా దళిత సంఘం రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య పాల్గొని మాట్లాడారు.ఎస్సి వర్గీకరణ కు మాల సోదరులు అడ్డు పడుతున్నారని మాదిగాలను కించ పరిచే విధంగా సామాజిక మాధ్యమాలలో వ్యవహరిస్తున్నారని తక్షణమే మానుకోవాలని కోరారు. అలాగే మాదిగ ఉప కులాల సన్నాహక సమావేశం కు మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,దళిత సంఘాల సీనియర్ నాయకులు బోయ రాంచంధర్ ,బోయ దేవందర్,



అల్మాస్ పేట కిష్టయ్య,ఊదరి వెంకటేష్ మహాజన్,ఉబ్బు వెంకటయ్య,బక్క శ్రీనాధ్, గుడ్డెటి యాదయ్య, బక్క శంకర్, బద్రి లింగయ్య, చింతల దేవరాజు, చింతల సాయిలు,మేడి యాదయ్య,బోయ రాము, తూర్పింటి రవి, మేడి యాదయ్య,కట్టెల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్,ఊధరి శ్యామ్,ఆరుట్ల లింగస్వామి,చంచల శ్రీనివాస్, దోనకొండ కృష్ణ, బొమ్మ మల్లేష్, బొమ్మ మైసయ్య,తదితరులు పాల్గొన్నారు..

## ప్రధాన రహదారులపై ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలి



మిర్యాలగూడ నవంబర్ 19:-( వార్త మిర్రర్ ప్రతినిధి) ప్రధాన రహదారులపై మండల కేంద్రాలలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ లకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దామరచర్ల, తిప్పర్తి, హాలియా, మల్లెపల్లి, మాల్, డిండి హుజర్నగర్ లలో ట్రామా కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు ఆయా ప్రాంతాలలో పరిసరాల్లో రకరకాల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సకాలంలో సరైన వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారన్నారు. అత్యవసర వైద్యం అందించడానికి ఆయా మండల కేంద్రాలల్లో అన్ని వసతులతో వైద్య సదుపాయలు ఏర్పాటు చేయాలన్నారు. మరి అత్యవసరం, తప్పని సరి అయితే మెరుగైన వైద్యం అందించడానికి పంపడానికి అన్ని సదుపాయాలున్న అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడమె కాకుండా పంపేదగ్గర వైద్యుల తో సంప్రదించాలన్నారు. సకాలం లో సరైన వైద్యం అందేలా చూడటానికి నిపుణులను సంకేతిక సిబ్బంది ని కూడా అందుబాటులో ఉంచాలన్నారు.

## రైతులు వరిపంటకు డిఎపి ఎరువులకు

## బదులుగా బదులుగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడాలి

### ఎడిఎ దేవ్ సింగ్



మిర్యాలగూడ , నవంబర్ 19:- (వార్త మిర్రర్) రైతులు వరి పంటలో డిఎపి ఎరువులకు ప్రత్యామ్నాయంగా సూటి ఎరువులను వాడాలని మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. దేవ్ సింగ్ కోరారు. విలేఖరులతో మాట్లాడుతూ సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పి), యూరియా, పొటాష్ (ఎంఓపి) వంటివి వాడుకోవాలని కోరారు. మొక్కలకు నిరూపయోగంగా ఉన్న భాస్వరం నిల్వలను మొక్కలకు అందించే విధంగా ఫొస్ఫో సోల్యుబుల్ బ్యాక్టీరియా (పిఎస్బి) ద్రవ, పొడి రూపంలో లభిస్తుందని ఆయన తెలిపారు. దీన్ని విత్తన శుద్ధి కోసం ఉపయోగించాలని కోరారు. డిఎపి 20:20:0, 14:35:14, 10:26:26 ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఎరువులను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని కోరారు.



## తుక్కుగూడ కాంగ్రెస్

## కార్యాలయంలో ఇందిరాగాంధీకి ఘనంగా నివాళి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 19 ==

భారతదేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతోత్సవాలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ... భారతరత్న ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఎన్నో కఠిన నిర్ణయాలు దేశం కోసం తీసుకున్నారని చెప్పారు.జవహర్ లాల్ నెహ్రూ హయాంలో జీతం తీసుకోకుండా కార్యదర్శిగా పని చేసి రాజనీతిజ్ఞురాలుగా పేరుగాంచారని కిచ్చెన్న గుర్తుచేశారు.దేశాన్ని 4 పర్యాయాలు పాలించిన ఉక్కు మహిళ ఎన్నో సంస్కరణలకు తెర తీశారని ఇందిరమ్మను లక్ష్మారెడ్డి కొనియాడారు.సీలింగ్ యాక్ట్ ద్వారా పేదలకు భూములిచ్చి సంచలనం సృష్టించారని కాంగ్రెస్ నేత గుర్తు చేశారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా... ఎదురొడ్డిన ఇందిరాగాంధీకి పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎక్కువన్నారు. నేటి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చే మహనీయురాలకు ఘన నివాళి అర్పించానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మీడియా ఇన్చార్జి కప్పాటి పాండురంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కృష్ణా నాయక్, టీపీసీసీ కార్యదర్శి జానకిరాం, యాదయ్య, మురళీధర్ రెడ్డి, రాకేష్ గౌడ్, అందుగుల సత్యనారాయణ సహా కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.



## దుర్గమ్మ కాలనీ వరకు స్ట్రీట్

## లైట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 19 :మల్లాపూర్ మండల కేంద్రంలో స్థానిక పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న దుర్గమ్మ కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తుంటాయి కాలానికి వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు మోర సతీష్. గత కొన్ని సంవత్సరాలుగా దుర్గమ్మ కాలనీకి వెళ్లే దారిలో స్ట్రీట్ లైట్ లేకపోవడం వలన రాత్రులు కాలినడకన వచ్చేవారికి కుక్కల బెడదతో కాలనీకి రావాలంటే భయం భయంగా ఉంది. కాలనీ గ్రామానికి దూరంగా ఉండటంతో ప్రతి అవసరానికి గ్రామంలోకి రావడం తప్పదు స్ట్రీట్ లైట్ లేక చీకట్లో చాలా ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు దుర్గమ్మ కాలనీ వరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బండి లింగస్వామి గౌడ్, తదితరులు ఉన్నారు.



## ఐక్యత ఫౌండేషన్

## ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

### - ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన

### ఎగ్జిక్యూటివ్ మెంబర్..సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వల చేసిన ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సుంకిరెడ్డి వరప్రసాద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగాసుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరం ఈరోజు అనగా తేది 19 నుండి 27 వరకుప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందనిమొదటి రోజు ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతున్నఉచిత కంటి శిబిరంలోమొదటి రోజు సాయంత్రానికి 430 మందికి పైగా పరీక్షలు నిర్వహించగాదాదాపు 220మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,26 మంది పేషంట్లు మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీ అర్హులు కావడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోశంకర నేత్రాలయ వైద్యులుబైరం రాజు,ప్రశాంత్, బాను, మహేష్,వెంకటేష్ లతో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లయ్య,మల్లేష్ నాయక్,రమేష్ గౌడ్,కొండల్ యాదవ్,రమేష్ నాయక్, కొండల్ రెడ్డి,రఘు,యాదయ్య, శేఖర్,శ్రీపతి, రవి యాదవ్, అభినవ్ రెడ్డి,శ్రీను, మహేష్, మల్లేహ నాయక్,కళ్యాణ్, భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మన ఉజ్వల భవిష్యత్తు కోసమే కులగణన : ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి ,రాజకీయ మరియు కులసర్వే ఇంటింటి కులణనన కుటుంబ సర్వే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని అన్నారు కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకు రిజర్వేషన్ల కోట పెంచాలన్న జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు ఇవ్వాలన్నా చదువుల్లో అవకాశాలు పెరగాలన్న కులగణన సర్వే అత్యంత అవసరం అన్నారు ఉప్పల లింగస్వామి కుల గణన పై అబద్ధపు ప్రచారాన్ని విద్యార్థులే తిప్పికొట్టాలి రిజర్వేషన్ 50 శాతం మించి ఇవ్వాలంటే సర్వే అవసరమని తెలిపారు ప్రతిపక్షం కులగణన పై అబద్ధపు ప్రచారాలు చేస్తూ కుట్రలకు తెర లేపుతుందని తెలిపారు ప్రతి ఒక్కరు కులగనన సర్వేకు ప్రజలు సహకరించాలని సూచించారు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



## ధన క్రాప్స్ సైన్సస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్రీడాకారుల దుస్తుల అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ధన క్రాప్స్ సైన్సెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాకారుల దుస్తులను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పివి రవికుమార్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, ప్రధానోపాధ్యాయులు నరసయ్య ల చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. జిల్లా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ ధనక్రాప్ సైన్సెస్ లిమిటెడ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ పద్మ,వినోద్ రెడ్డి,జి పవన్ కుమార్,పి విశ్వనాథం, యాదయ్య, రఘుపాల్ రెడ్డి,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి కృష్ణమూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్,19:ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని టిఎస్ఐఐసీ కాలనీ కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శివపార్వతుల కళ్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయ మేనేజర్ చింతకంటి శ్రీనివాసరావు,ఆలయ వేద పండితులు గౌరీపట్ల సురేష్ శర్మ,జోషి దిలీప్ శర్మ, శంకరయ్య స్వామి, రామాచారి, రామాచార్యులు, శివశంకర్,మాజీ కార్పొరేటర్ పావని,నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, చంద్రమోహన్,సీతారాంరెడ్డి,మురళి పంతులు,అరుణ్,ప్రకాష్,రాజేష్ పాల్గొన్నారు.

## ఈనెల 21న ఉచిత కంటి వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19



రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 21తేదీ గురువారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు. రేకుర్తి కంటి వైద్య శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారికి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి శిబిరం రాయికల్ పట్టణంలోని బాలుర పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు.



## భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన..స్వర్గీయ ఇందిరాగాంధీ

### దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 19చౌటుప్పల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ స్మారక భవన్ లో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తనంతరం మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానిగా సేవలందించిన ఇందిరాగాంధీ అని అన్నారు.ఆమె దేశానికీ చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి హరిజన గిరిజనలకు భూ పంపిణీ రాజభరణాల రద్దు బ్యాంకుల జాతీయకరణ చేసిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, పోలోజు అనిల్ కుమార్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ,షాదిఖాన చైర్మన్ కరీం, ఊదరి నరసింహ, బొంగు జంగయ్య, మొగుదాల రమేష్, ఆవుల ఏసు,చిలువేరు శ్రీశైలం,ఎండీ ఏజాస్,పాలకూర యాదయ్య,ఎర్రగోని లింగస్వామి,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి

### కార్మిక హక్కులను కాపాడాలి

### సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ముందు నిరసన



మిర్యాలగూడ, నవంబర్ 19 :-( వార్త మిర్రర్)ఆర్టిసి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టిసి డిపో ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ పరిపాలన కార్మికుల ప్రజాస్వామ్యపు హక్కులను కాల రాశారని కార్మికుల న్యాయమైన ఉద్యమంపై ఉక్కు పాదం మోపారని విమర్శించారు .అయితే నిరంకుశ కెసిఆర్ పాలన అంతమై కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు .నిరంకుశ పాలనాతో నియంతలా వ్యవహారించే పాలకుడైనా ఎవ్వరైనా ఓటమి నీ మూటకట్టుకోనీ తిరుగడమేనన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలి, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి,బస్సుల సంఖ్యను పెంచాలని,పి ఎఫ్, ఎస్బర్బీస్, ఎస్ బి ట్రస్ట్ లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ రావు, దైద దేవయ్య, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి వినయ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి పగిళ్ళ కృష్ణయ్య, కార్యదర్శి రాములు, వెంకన్న, బెంకటేశ్వర్లు, విజయలక్ష్మి కోడిరెక్క మల్లయ్య, బొంగరాల వెంకటయ్య, జెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

### బడుగుల ఆశాజ్యోతి ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం కృషి ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ నవంబర్ 19:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మొదటి భారత మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని సాగర్ రోడ్డుపై ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశపు తొలి మహిళా,ఏకైక మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ రాజకీయ జీవితం ఎంతో మందిని ప్రభావితం చేసిందని కుటుంబం అంతా దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప నాయకులన్నారు.రాజకీయాల్లో రాణించాలి అనుకునే నేటి మహిళలకు ఇందిరాగాంధీ జీవితం ఎంతో ఆదర్శమని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో సుభిక్షంగా ఉండే ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించేందుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు.గాంధీకి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహబూబ్ ఆలీ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకోప్పుల సైదులు, గాయం ఉపేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డీ నర్సిరెడ్డి,, కౌన్సిలర్లు దేశిది శేఖర్ రెడ్డి, ఎస్కే జావేద్, గంధం రామకృష్ణ,శాగా జలంధర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగునాయక, కె.రామలింగయ్య, ఆర్. జగ్గా రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, గాజుల శ్రీనివాస్, నారాయణరావు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఈనెల 21న నగరంలో లోక్ మంథన్ భాగ్యనగర్ ....2024

### హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19 ....ప్రాచీన కళలు, సంస్కృతి యొక్క గొప్ప అంశాలను ప్రపంచానికి తెలియజేయడం లోక్ మంథన్ యొక్క ప్రధాన లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం రాత్రి తార్నాక లోని తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో లోక్ మంథన్ భాగ్యనగర్ 2024.... కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 21 నుండి 24 వరకు లోక్ మంథన్ కార్యక్రమము ఉంటుందన్నారు. శిల్పారామం లో జరిగే ఈ కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభిస్తారని, 22న భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ లోకమంథన్ లో పాల్గొంటారని తెలిపారు. ఇప్పటివరకు, భోపాల్, రాంచీ, గౌహతిలో దీని కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ ఏడాది హైదరాబాద్లో నాల్గవ లోక్ మంథన్ జరుగుతోందన్నారు. అంతరించిపోతున్న ట్రైబల్స్ తమ జానపద సంస్కృతిని ప్రదర్శిస్తారని తెలిపారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఫుడ్ స్టాల్స్ కూడా ఉంటాయన్నారు. అనంతరం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పునరుద్ధరణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. గిరిజన సంస్కృతిని తెలియజేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రామకృష్ణ, వీరబాబు తో పాటు తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, రామువర్మ,ఈసీ మెంబర్ నిరంజన్ బాబు, కోశాధికారి హరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ భారత ఉక్కు మహిళ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళ వారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన నివాసంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1966 జనవరి 24న మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించింది. నేటివరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్ని చేపట్టలేదు అన్నారు.ఇందిర ప్రధానమంత్రి అయ్యే నాటికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఏమంత సజావుగా లేవు. అంతర్గత కుమ్ములాటలు అప్పుడే ప్రారంభమయ్యాయి. పార్టీలో మొరార్జీ దేశాయ్ లాంటి వారు అసమ్మతివాదులుగా తమ గళాన్ని వినిపించారు. ప్రధాన మంత్రి పదవికి జరిగిన పోటీలో ఇందిరా గాంధీ మొరార్జీ దేశాయ్ ను అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి కామరాజ్ మద్దతుతో సిండికేట్ సహాయంతో 355-169 ఓట్లతో ఓడించి దేశ 3వ ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టింది. మొరార్జీ దేశాయ్ ఇందిరను మూగ బొమ్మ (గూంగీ గుడియా) గా అభివర్ణించాడు. అయితే అది సరైనది కాదని ఇందిర ముమ్ముందు తన చర్యల ద్వారా నిరూపించుకుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజి సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పీ ఏ సీ ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనూస్,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తిపార్థి రుక్మా రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాస్ కృష్ణయ్య, మాజి ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, పార్వతి చందు నాయక్,శుక్కు నాయక్, మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీలు బుజ్జి లచ్చీరామ్ నాయక్,యుగంధర్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు,మాజి సర్పంచులు పాప నాయక్,రమేష్ నాయక్, రంగయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య,మాజి ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్, మహా లక్ష్మయ్య, సురేందర్,కొండల్,అశోక్ గౌడ్,యువ నాయకులు సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలు నాయక్ వినతి పత్రం



దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ చందంపేట మండలం పెద్దమూల గ్రామపంచాయతీలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి గ్రామ సమస్యల గురించి భూ సమస్యల గురించి పెద్ద మూల రోడ్డు విషయంలో అంతేగాక గ్రామ అభివృద్ధి గురించి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పేర్ల నాగేష్, సుందరయ్య ,బిక్షపతి భిక్షమయ్య, బండి వెంకట రాములు ,మేకల వెంకటయ్య ,సత్తెరసాల బిక్షపతి, నూనె బుచ్చమయ్య ,ముత్యాల కుమార్ ,చేపూరి వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.





## క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వి ఏం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమీషనర్ శ్రీ విశ్వనాధన్, ఐ ఏ ఎస్

విశాఖపట్నం వార్త మిర్రర్ పరదేశిపాలెంలో (ఓజోన్ వాలీ ) గంభీరం, గిడిజాల, తర్లువాడ, కుషలవాడ మరియు జగన్నాధపురం లలో సంస్థ అభివృద్ధి చేస్తున్న %=జ% లేఅవుట్లు నందు జరుగుతున్న వివిధ మౌలిక వసతుల కల్పన పనులను పరిశీలించి వాటి స్థితి గతులను మరియు కాలపరిమితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశించబడిన కాలపరిమితిలోపు పూర్తి చేయాలని గుత్తేదారులను, అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, వేణుగోపాల్ కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, సుధీర్, సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ యుగేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీల ముద్దుబిడ్డ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం దేవరకొండ పట్టణంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ గారు ఆధ్వర్యంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో కేక్ కటింగ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు కలగోని రమేష్, ధనరాజ్ యాదవ్ ,సురేష్ యాదవ్, నాగరాజ్ గౌడ్, అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు



## లాలాగూడ నూతన ఇన్స్ పెక్టర్ ను కలిసిన బిజెపి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19.... లాలాగూడా పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఇన్స్పెక్టర్ రఘు బాబు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్,, డివిజన్ అధ్యక్షుడు రాముర్మ, శశికాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు..



## సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆర్డిఓ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో సమగ్ర ఇంటింటి సర్వేను ఆర్డిఓ (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్) మధుసూదన్ గౌడ్ పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించిన ఆర్డిఓ,సర్వే కార్యాచరణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలు పరిస్థితులను గుర్తించేందుకు వివరాలు సేకరించబడు తున్నాయని తెలిపారు. పౌరుల నుంచి సర్వేపై వచ్చిన స్పందనలను కూడా ఆర్డిఓ సమీక్షించారు. సర్వే సిబ్బందికి తగిన మార్గదర్శకాలను ఇచ్చి, ప్రజలతో మమేకంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మేనేజర్ వెంకటి, వాలంటీర్లు,మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు. సర్వే ద్వారా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ స్పష్టం చేశారు. అనంతరం రాయికల్ మండలం లోని అల్లీపూర్ అయోధ్య పాక్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి కొనుగోలు కేంద్రాలని రాయికల్ తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యుమ్ తో కలిసి సందర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



మిర్యాలగూడ, నవంబర్ 19:- (వార్త మిర్రర్ ప్రతినిధి) -నార్కట్ పల్లి - అద్దంకి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గోగులముడి త%శీ%బి(40) సోమవారం రాత్రి చనిపోయాడని రూరల్ ఎస్ఐ పి.లోకేష్ మంగళవారం తెలిపారు. తంబి హెూండా యాక్టివా ను నడుపుకుంటూ మిర్యాలగూడ వస్తూ, గూడూర్ దగ్గర నార్కెట్ పల్లి-అద్దంకి రహదారి పైన ట్రాలీ ఆటో కు వెనుక చక్రాల మినీ ట్రాల్లీ గల దానిని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రాంగ్ పార్కింగ్ పెట్టి ఉంచగా మృతుడి స్కూటి తగిలి తీవ్ర గాయాలై చికిత్సకై విజయవాడకు తరలించగా సోమవారం రాత్రి చనిపోయాడు. మృతుడు కృష్ణా జిల్లాకు చెందిన వాడు. దామరచర్ల వైటీపిఎస్ లో వెల్డింగ్ పని చేస్తున్నాడని తెలిపారు. మృతునికి ఒక కుమార్తె సంతానం, మృతుని భార్య డిఎవి స్కూలులో ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తున్నారు. భార్య మంగళవారం ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మంచి స్పందన..... డిప్యూటీ మేల్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 19... తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని, వారి వివరాలను సర్వే అధికారులకు అందించారు.ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక స్థితి, ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి, మరియు వారి జీవన విధానం పై సమాచారం సేకరించడం జరుగుతుంది. ఈ వివరాలు రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలకు పునాదిగా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ చారిత్రా, సర్వే సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సహకారంతో సర్వే విజయవంతంగా జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.



## నేడు వేములవాడకు విచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతం సుస్వాగతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 19 నేడు వేములవాడ సభలో గల్ఫ్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదములు.గల్ఫ్ బాధితుల కుటుంబాలకు స్వయంగా ముఖ్యమంత్రి గారు 5 లక్షల రూ" మృతదాన సాయం అందజెస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. అదే విధంగా ఎన్నికల సమయాన గల్ఫ్ లో మరణించిన కుటుంబాలతో స్వయంగా రేవంత్ రెడ్డి గారే మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గల్ఫ్ లో మరణించిన కార్మికుల కుటుంబాలందరిని ఆదుకుంటామని బలమైన భరోసాను ఇచ్చి పుట్టెడు దుఃఖంతో వచ్చిన వారికి ధైర్యాన్ని నింపి పంపడం జరిగింది.కాబట్టి ఇచ్చిన మాటకు కట్టుబడి 2014 జూన్ 2 తెలంగాణ ఏర్పడిన నుండి ఇప్పటివరకు గల్ఫ్ లో మరణించిన అందరి కార్మికుల కుటుంబాలకు రూ '5 లక్షల సహాయాన్ని అందజేసి వారి కుటుంబాలకు పెద్ద కొడుకువై ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాం అని రాయికల్ మండల గల్ఫ్ జెఏసి అధ్యక్షులు శ్యామ్ ముత్యాల అన్నారు.

# ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత:::ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న ప్రజలు ప్రమాదవశాత్తుతో బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పలువురు మండలానికి చెందిన వివిధ గ్రామాలోని 200 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 28,80,000 రూ,, విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు..సంక్షేమ పథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,మాజి సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తిపార్థీ రుక్మా రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీరందాస్ కృష్ణయ్య, మాజి ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, శుక్కు నాయక్, మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీలు బుజ్జి లచ్చీరామ్ నాయక్,యుగంధర్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,శ్రీనివాస్ యాదవ్,పట్టణ అధ్యక్షులు యూనూస్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచులు పాప నాయక్,రమేష్ నాయక్, రంగయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య,మాజి ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్, మహా లక్ష్మయ్య, సురేందర్,కొండల్,అశోక్ గౌడ్,యువ నాయకులు సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల్లో సంక్షేమ హాస్టల్స్

- బాలుర హాస్టల్లో బెడ్లు లేక హాస్టల్ విద్యార్థుల అవస్థలు
- ఒకే బెడ్ పై ఇద్దరు విద్యార్థులు పడుకుంటున్న వైనం
- హాస్టల్లో ఏళ్ల తరబడిగా తీరని సమస్యలు
- ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాల దుస్థితి




కల్వకుర్తి నవంబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఒకప్పుడు విద్యార్థులతో నిండుగా ఉండే బిసి హాస్టల్ నేడు విద్యార్థులు లేక తెల్లబోయింది. సరిపడా వసతులు లేక విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. దీంతో హాస్టల్ లో ఉండడానికి విద్యార్థులు ఇష్టపడడం లేదు. ప్రస్తుతం బీసీ హాస్టల్ లో 30 మంది విద్యార్థులకు మించడం లేదు. కొన్ని హాస్టల్లో మాత్రం ఇన్చార్జి వార్డెన్ లతోనే హాస్టలను నెట్టుకొస్తున్నారు. క్రమేనా హాస్టల్స్ కనుమరుగ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.పాలకులు గాని సంబంధిత అధికారులు గానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.సమస్యలతో పాటు విద్యార్థుల క్రమ శిక్షణ పై శ్రద్ధ చూపే వారు లేకపోవడంతో తమ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి తల్లిదండ్రులు ఇష్టపడడం లేదు.చాలామంది విద్యార్థులు నిత్యం పరిసర గ్రామాల నుంచి వెళ్తున్నారు తప్ప హాస్టల్స్ లో ఉండడానికి సుముఖత చూపడం లేదు. ముందుకు సాగని చదువులుకొన్నేళ్ల కిందట నిర్మించిన ఈ హాస్టల్ భవనంలో తలుపులు, కిటికీలు,బాత్ రూమ్ తలుపులు, సరిగా లేవు, చలికాలంలో విద్యార్థులు కిటికీలకు బట్టలు అడ్డుగా కడుతూ కాలం ఎలా తీస్తున్నారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు తలుపులకు గడియలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హాస్టల్లో కొన్నిచోట్ల కిటికీలు, తలుపులు పగిలిపోయి ఉన్నాయి,హాస్టల్ మెయిన్ ద్వారం గేటు శిథిలావస్థకు చేరుతుంది. మరుగుదొడ్ల మ్యాన్ హెూల్స్ పగిలిపోయి దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరుగుదొడ్ల మ్యాన్ హెూల్ పగిలిపోయిన దగ్గర తూతూ మంత్రంగా రాతిబండలతో కప్పి చేతులు దులుపుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో పడుకోవడానికి బెడ్స్ లేక ఒకే బిట్స్ పై ఇద్దరు విద్యార్థులు నిదురిస్తున్నామని విద్యార్థులు తమ సమస్యను ఎవరు పట్టించుకోవడంలేదని తెలియజేశారు.చలికాలంలో స్నానాలకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు హాస్టల్ విద్యార్థులు ప్రొద్దున్నే లేచి స్నానాలు చేసి పాఠశాలలకు వెళుతుంటారు. ఈ తరుణంలో ముందే చలికాలం హాస్టల్లో వేడి నీటి వసతి లేక చల్లటి నీటితో స్నానాలకు చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని, హాస్టల్లో వేడి నీటి మిషన్ ఉంది.కొన్ని నెలల కిందట మిషన్ రిపేర్ కు వచ్చింది. ఈ మిషన్ రిపేర్ కొచ్చినా కూడా హాస్టల్ యజమాన్యం నేటి వరకు కూడా రిపేరు చేసి వినియోగంలోకి తేకపోవడంతో విద్యార్థులు చలికి తట్టుకోలేక పోతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇకనైనా హాస్టల్ యజమాన్యం తక్షణమే స్పందించి విద్యార్థులకు వేడి నీటి ని, ఇతర సమస్యలను తీర్చాలని హాస్టల్ విద్యార్థులు కోరుతున్నారు.హాస్టల్లో ప్రహరీ గోడకు ఆనుకొని డ్రైనేజీ పేరుకుపోయింది. డ్రైనేజీ వాసన వల్ల విద్యార్థులు అన్నం కూడా తినలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు, సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఇలాగే ఉంటే రోగాల బారిన పడతామని అంటున్నారు, అక్కడే డ్రైనేజీ పేరుకుపోయి ఉండటంతో హాస్టల్ విద్యార్థుల ఇక్కడి పరిసరాలనే ఉంటారు కాబట్టి నిర్వాహకులు ఆ డ్రైనేజీని శుభ్రపరచాలని విద్యార్థులు కోరుతున్నారు. తక్షణమే హాస్టల్ యజమాన్యం విద్యార్థుల సమస్యలపై స్పందించి పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు

# రెండవ పి.ఆర్.సి ని, నాల్గు డి.ఏ లను ప్రకటించాలి.

### తెలంగాణ పెన్షనర్స్ %డ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా శాఖ




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్).... తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సత్వర పరిష్కారం గురించి ఆందోళన చేయడానికి మంగళవారం ఉదయం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం పెన్షనర్ల డిమాండ్ల వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కు జిల్లా కమిటి సమర్పించింది .రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నిరసన ప్రదర్శన లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టి ఏ పి ఆర్ పి ఏ ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కరించ బడటం లేదని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన తక్షణంపెన్షనర్ల సమస్యలనుపరిష్కరిస్తామని తమ మ్యానిఫెస్టోలో ప్రకటించటం జరిగినప్పటికీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలల కాలమైన సమస్యలలో కేవలం నెల మొదటి తేదీకి వేతనాలు, పెన్షన్లు చెల్లించడం తప్ప మరేవి పరిష్కరింపబడలేదని పెండింగులు ఉన్న 4 డి.ఏ లను ప్రకటించాలని 2వ పి.ఆర్.సి నిజూలై 2023 నుండి 30% ఫిట్మెంట్ తో ప్రకటించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పెన్షనర్ల సి.వి.పి మినహాయింపులను 12 సంవత్సరాలకు కుదించాలని ఉద్యోగులకు పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ స్కీమ్ కింద అమలు చేయాలని రూ.398 /- రూపాయలతో నియామకమైన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ పెన్షన్ బెనిఫిట్ పొందుటకు వీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని, అర్హత కలిగిన ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని 11వ పి.ఆర్.సి సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ఒకటి జులై 2018 తదుపరి రిటైర్ అయిన వారందరికీ 20సం.ల సర్వీస్ కు ఫుల్ పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని గ్రాట్యుటీని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా 20 లక్షలు చెల్లించాలని మెడికల్ అలవెన్స్ రూ.600/-ల నుండి రూ.3000/- లకు పెంచాలని కమ్యూనికేషన్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్ గ్రాట్యూటి కరువు భత్యం ఏరియర్స్ పిఆర్సి ఏరియర్స్ ఏవైనా వాయిదాలు కాకుండా ఏక మొత్తంలో నెలలోపే చెల్లించాలని వైద్య చికిత్స ఖర్చుల ధరలు ప్రస్తుత కాలానికి అనుగుణంగా సవరించాలని మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను మూడు నెలల్లోగా చెల్లించాలని ,సీనియర్ సిటిజనులకు ఆర్టీసీ ప్రయాణ టికెట్లలో 50% రాయితీ కల్పించాలని, పెన్షనర్ల కూడా తెలంగాణ పారితోషకం ప్రకటించాలని టాప్రా సంఘానికి గుర్తింపు ఇవ్వాలని కోరారు. పెన్షనర్ల నిరసన ప్రదర్శన జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టాప్రా పూర్వ రాష్ట్ర కార్యదర్శి కుంభం సత్తిరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలో నున్న పెన్షనర్ల సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని కోరారు. పెన్షనర్ల నిరసన ప్రదర్శనకు సంఘీభావ%శీ% ప్రకటిస్తూ తెలంగాణఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్) నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలసాధనకు పోరాటమే శరణ్యమని పెండింగులో నున్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్ రెడ్డి ,జిల్లా కోశాధికారి ఎండి అబ్దుల్ ఖాదర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి వనం వాణిశ్రీ, వాడపల్లి రమేశ్, జిల్లా కార్యదర్శి గూండాల బిక్షమయ్య , మిర్యాలగూడ డివిజన్ సీనియర్ నాయకులు పి.సత్యనారాయణ రావు, పి.రమణా రెడ్డి,కేశవులు,నకిరేకల్ ఏరియా నాయకులు చాపల అంజిరెడ్డి, భృగుమహర్షి,శ్రీమతి టికౌసల్య,కుందూరు వెంకట్ రెడ్డి,వై.సత్తయ్య, శేపూరి పరశు రాములు, ముజాహేద్,కృష్ణారావు,బి.వెంకయ్య,పి .కృష్ణయ్య,వి.యాదగిరి,బి.లింగా రెడ్డి, బి.నర్సింహ రెడ్డి, జె.వీరయ్య మరియు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

దేవరకొండ నవంబర్ 19 వార్త మిర్రర్ శీతాకాలం సమీపిస్తుండడంతో చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న అనాధలకువీధివిక్రయదారులకు వృద్ధులు మహిళలకు లయన్స్ సభ్యుడు శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ శీతాకాలంలో చలి నుండి కాపాడడం కోసం దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంతో పాటు వారికి ఆసరాగా నిలవడం లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు లయన్స్ సభ్యుల జన్మదినాలు వివాహ వార్షికోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి వేలాదిమందికి మందులను అందజేసి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవ కోసం ఎదురు చూస్తున్నారని వాటిని ఏడాది కాలంలో పూర్తిచేసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం కోసం తమ సారథ్యంలో ముందుకు వెళ్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాసులు, వనం శ్రీనివాసులు, లకుమారపు మల్లయ్య, ఏలే కుమార్ లు పాల్గొన్నారు.



## వార్నీ.. మరోసారి షాకిచ్చిన బంగారం.. హైదరాబాద్‌లో తులం ఎంత పెరిగిందంటే?

గతవారం రోజుల్లో బంగారం, వెండి ధరలు తగ్గుతూ, పెరుగుతూ వస్తున్నాయి. కొన్ని రోజులు తగ్గుతూ వచ్చిన ధరలు, గత రెండు రోజులుగా పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం కూడా వినియోగదారులకు బంగారం, వెండి ధరలు షాకిచ్చాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు.. మరోసారి పెరుగుతూ వినియోగదారులకు షాకిస్తున్నాయి. ఒక్క రోజులో 24 క్యారెట్ల బంగారం ధరపై రూ. 770 పెరగగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 710 పెరిగింది. దీంతో ప్రస్తుతం హైదరాబాద్ బులియన్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 77,080 కాగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 70,660గా ఉంది. అలాగే, వెండి ధరలు కూడా పెరిగాయి. హైదరాబాద్‌లో ఏకంగా రూ. లక్ష దాటింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..